ప్రభాత
# ఉదయం
తెలుగు దినపత్రిక



## రిపోర్టర్లు కావలెను
అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.
ఉదయం
సంప్రదించండి
ఫోన్: 93910 89608



సంపుటి: 3 | సంచిక: 193 | పేజీలు: 4 | వెల: రూ.3/- | శుక్రవారం 24 అక్టోబర్ 2025 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి


# హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన... స్తంభించిన జనజీవనం



హైదరాబాద్‌లోని పలు ప్రాంతాల్లో ఉరుములతో కూడిన భారీ వర్షం
రోడ్లన్నీ జలమయం కావడంతో ట్రాఫిక్ జామ్
కూకట్‌పల్లి, అమీర్‌పేట్, జూబ్లీహిల్స్‌లో కుండపోత వాన
మరో గంటలో మరిన్ని ప్రాంతాలకు వర్ష సూచన జారీ
అవసరమైతేనే బయటకు రావాలని ప్రజలకు పోలీసుల సూచన

**హైదరాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**

రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌ను గురువారం సాయంత్రం భారీ వర్షం ముంచెత్తింది. ఉరుములు, మెరుపులతో కూడిన కుండపోత వాన కారణంగా నగర జీవనం ఒక్కసారిగా స్తంభించిపోయింది. పలు ప్రధాన రహదారులన్నీ జలమయమై, కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ నిలిచిపోవడంతో కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే ఉద్యోగులు, ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.నగరంలోని అల్వాల్, శామీర్‌పేట్, కూకట్‌పల్లి, కేపీహెచ్‌బీ, అమీర్‌పేట్, బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, సనత్‌నగర్, ఎర్రగడ్డ సహా అనేక ప్రాంతాల్లో ఏకధాటిగా వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. రోడ్లపై వర్షపు నీరు భారీగా చేరడంతో ఎక్కడికక్కడ వాహనాలు నిలిచిపోయి, నగరంలో తీవ్రమైన ట్రాఫిక్ అంతరాయం ఏర్పడింది.ఈ నేపథ్యంలో హైదరాబాద్ వాతావరణ శాఖ కీలక హెచ్చరిక జారీ చేసింది. మరో గంట వ్యవధిలో ఉప్పల్, తార్నాక, సికింద్రాబాద్, హిమాయత్‌నగర్, ఖైరతాబాద్, బేగంపేట్, మాదాపూర్, మియాపూర్, హైటెక్ సిటీ, శేర్లింగంపల్లి

..మిగతా 2లో

## హైకోర్టు తీర్పు తర్వాతే
# స్థానిక ఎన్నికలపై నిర్ణయం
## తెలంగాణ ప్రభుత్వం అప్ డేట్

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని మంత్రి పొంగులేటి స్పష్టీకరణ**

**వచ్చే నెల 7న మరోసారి కేబినెట్ భేటీ**

**హైదరాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**

తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలపై నెలకొన్న ఉత్కంఠకు రాష్ట్ర ప్రభుత్వం తెరదించింది. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు తీర్పు వెలువడిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసింది. గురువారం జరిగిన కేబినెట్ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.






బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నొక్కిచెప్పారు. ఈ అంశంపై నవంబర్ 3న హైకోర్టులో విచారణ జరగనుందని తెలిపారు. "ఉన్నత న్యాయస్థానం నుంచి తీర్పు రాగానే, కేబినెట్‌లో చర్చించి స్థానిక ఎన్నికలపై తుది నిర్ణయం తీసుకుంటాం. ఈ క్రమంలో నవంబర్ 7న మరోసారి కేబినెట్ సమావేశం అవుతుంది" అని పొంగులేటి శ్రీనివాసరెడ్డి వివరించారు.ఈ సమావేశంలో కేవలం ఎన్నికల అంశమే కాకుండా పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రవ్యాప్తంగా నిర్మాణంలో ఉన్న నాలుగు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించింది. దీంతో పాటు, 1500 మెగావాట్ల సామర్థ్యంతో బ్యాటరీ విద్యుత్ స్టోరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. పాతబడిన రామగుండం థర్మల్ ప్లాంట్‌ను కూల్చివేయాలని కూడా నిర్ణయించింది. నల్గొండ జిల్లా ఫ్లోరైడ్ బాధితుల సమస్యపై కేబినెట్ ప్రత్యేకంగా చర్చించినట్లు మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం వారిని పట్టించుకోలేదని విమర్శించారు. శ్రీశైలం

..మిగతా 2లో



# మరో వందేళ్లయినా 'జంగల్‌రాజ్'ను మర్చిపోరు

## ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**

బిహార్‌లో ఆర్జేడీ 'జంగల్ రాజ్' (ఆటవిక పాలన)పై మరో వందేళ్లయినా చర్చ జరుగుతూనే ఉంటుందని ప్రధాని నరేంద్ర మోదీవ్యాఖ్యానిం చారు. ప్రతిపక్షాలు తమ దురాగతాలను దాచి పెట్టేందుకు ఎంత ప్రయత్నించినా.. ప్రజలు క్షమించరన్నారు. ప్రతిపక్షాలది 'మహాగఠ్‌బంధన్' కాదని.. 'లఠ్‌బంధన్ (నేరస్థుల కూటమి)' అని విమర్శించారు. ఆ పార్టీల నేతలంతా బెయిల్‌పై బయట తిరుగుతున్నవారేనని పేర్కొన్నారు. 'మేరా బూత్ సబ్‌సే మజ్‌బూత్: యువ సంవాద్' ఆడియో కాన్ఫరెన్స్‌లో ప్రధాని మోదీ ఈ మేరకు ప్రసంగించారు. బిహార్‌లో ఆర్జేడీ పాలనలో సాగిన అకృత్యాలపై నేటి తరం యువకులకు అవగాహన కల్పించేలా భాజపా శ్రేణులు చొరవ తీసుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. దేశంలో ఎన్డీయే సర్కారు నేతృత్వంలో అభివృద్ధి మహాయజ్ఞం జరుగుతోందన్నారు. బిహార్ సైతం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో స్థిరమైన ప్రభుత్వం ఉండటం వల్లే ఇది సాధ్యమైందని చెప్పారు. అందుకే.. స్థానిక యువత సైతం 'వేగంగా దూసుకెళ్తోంది బిహార్.. మరోసారి ఎన్డీయే సర్కార్' అని నినదిస్తున్నట్లు తెలిపారు."ప్రతిపక్ష నేతలకు తమలో తాము ఎలా పోట్లాడాలో, స్వప్రయోజనాలను ఎలా కాపాడుకోవాలో మాత్రమే తెలుసు. బిహార్‌ను ఆటవిక రాజ్యం నుంచి బయటకు తీసుకొచ్చేందుకు, శాంతిభద్రతలను నెలకొల్పేందుకు సీఎం నీతీశ్‌కుమార్, ఎన్డీయే నేతలు ఎంతో కృషి చేశారు. స్థానికంగా మావోయిస్టులను నిర్మూలించే దిశగా ప్రభుత్వం వేగంగా ముందుకు సాగుతోంది. రాష్ట్రంలో టెక్నాలజీ, స్టార్టప్ హబ్‌లను సృష్టించాల్సిన అవసరం ఉంది. ఈ ఎన్నికలు రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయాన్ని లిఖిస్తాయి. యువత కీలక పాత్ర పోషిస్తుంది" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.



# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం

**'కాంగ్రెస్ బాకీ కార్డులను ప్రతి ఇంటికి పంచాలి**

**ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి**

**రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చింది**

**పార్టీ నేతలకు కేసీఆర్ దిశానిర్దేశం**

**హైదరాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**

జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గ ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యంగా భారత రాష్ట్ర సమితి నాయకులకు పార్టీ అధినేత కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో దాదాపు రెండున్నర గంటలకుపైగా పార్టీ సీనియర్ నేతలతో కేసీఆర్ సమావేశమయ్యారు. ఉప ఎన్నిక ప్రచారంలో అనుసరించాల్సిన

..మిగతా 2లో



# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

## ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు

**మెల్‌బోర్న్, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**

తెలంగాణను గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ ఐటి శాఖమంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. మెల్‌బోర్న్‌లో ఆస్ట్రేలియా లైఫ్ సైన్సెస్ అత్యున్నత నిర్ణాయక సంస్థ 'ఆస్ బయోటెక్' నిర్వహించిన సదస్సులో శ్రీధర్‌బాబు కీలకోపన్యాసం చేశారు. తెలంగాణ లైఫ్ సైన్సెస్ సాధించిన పురోగతి, భవిష్యత్ ప్రణాళిక, పెట్టుబడులకు ఉన్న అనుకూలతలను వివరించారు.జీడీపీలో తెలంగాణ వాటా 5శాతం, గత ఆర్థిక సంవత్సరంలో జాతీయ సగటు కంటే రాష్ట్ర జీఎస్‌డీపీ

..మిగతా 2లో

## ఇద్దరు పిల్లల నిబంధన
# ఎత్తివేత
## తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం

**గవర్నర్ జిష్ణుదేవ్ వర్మకు ఆర్డినెన్స్ బిల్లు**

**హైదరాబాద్, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)**



తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన' ఎత్తివేతకు కేబినెట్ ఆమోదం తెలిపింది. పంచా యతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3) తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. ఇప్పటికే పంచాయతీ రాజ్ చట్టం 2018లోని సెక్షన్ 21(3)ని సవరించే ఆర్డినెన్స్‌పై ఆ శాఖ మంత్రి సీతక్క, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంతకం చేశారు.కేబినెట్ ఆమోదం పొందిన నేపథ్యంలో ఆర్డినెన్స్ బిల్లు గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ దగ్గరకు వెళ్లనుంది. గవర్నర్ ఈ బిల్లును ఆమోదిస్తే వచ్చే గ్రామీణ స్థానిక ఎన్నికల్లో ఇద్దరికి మించి పిల్లలు ఉన్నవారు కూడా పోటీ చేసేందుకు వీలు కలుగుతుంది. కాగా, 1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన కల్పించడానికి ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. 1994 తర్వాత మూడో సంతానం కలిగిన వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులుగా మారారు.1994లో అప్పటి ప్రభుత్వం కుటుంబ నియంత్రణపై అవగాహన

..మిగతా 2లో



అల్వాల్ లో పంచముఖ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహాన్ని ఆవిష్కరించిన పూజారులు

# పంచముఖి చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహం ఆవిష్కరణ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) అక్టోబర్ 23 ( ప్రభాత ఉదయం) దేవుని ఆల్వాల్లో గురువారం నూతనంగా ఏర్పాటు చేసిన పంచముఖ చంద్రమౌళీశ్వర స్వామి విగ్రహాన్ని ఆలయ ప్రధాన అర్చకులు పెద్ది కృష్ణమూర్తి ఉమా చంద్రమౌళీశ్వర పంచముఖ శంకరుని విగ్రహాన్ని ఆవిష్కరించారు. విగ్రహ దాత మాచిరాజు జోగిరాజు అని ఆలయ పూజారులు తెలిపారు. పెద్ద ఎత్తున భక్తులుచేరి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో శశిధర్ పంతులు, మురళి పంతులు, శ్రీధర్ పంతులు పాల్గొన్నారు.



కొత్తగూడ న్యూ బ్లూమ్ స్కూల్ జరిగిన ఐక్యరాజ్య సమితి దినోత్సవ కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ పూలపల్లి వెంకటరమణ



సమావేశానికి హాజరైన విద్యార్థులు

# విద్యార్థులకు ఐక్యరాజ్య సమితిపై అవగాహన అవసరం

శేరిలింగంపల్లి : అక్టోబర్ 23, (ప్రభాత ఉదయం)కొత్తగూడ సఫారీనగర్ లోని న్యూ బ్లూమ్ హైస్కూల్ లో ఐక్యరాజ్య సమితి దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఐక్యరాజ్య సమితి దినోత్సవాన్ని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ నిర్వహించగా పాఠశాల ప్రిన్సిపాల్ కిరణ్ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథి చంచల్ గూడ ప్రభుత్వ డిగ్రీ కళశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పూలపల్లి వెంకటరమణ విచ్చేసి మాట్లాడుతూ ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ చట్టాలు భద్రత దేశాల ఆర్థిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి మానవ హక్కులపై సమిష్టి కృషి చేసేందుకు ప్రపంచ దేశాల ఏర్పాటు చేసుకున్న ఒక అంతర్జాతీయ సంస్థ అన్నారు. అక్టోబరు 24వ 1945న 51 దేశాలతో ఏర్పాటై ప్రస్తుతం 193 దేశాలు సభ్యత్వం కలిగి సమితి నడుస్తుందని చెప్పారు. దీని ప్రధాన కార్యాలయం న్యూయార్క్ నగరంలో ఉ ందనితెలిపారు. సభ్యదేశాల మధ్య యుద్ధాలు జరుగకుండ చూడటం అంతర్జాతీయ తగాదాలను శాంతియుతంగా పరిష్కరించడం ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.దేశాల మధ్య స్నేహ సంబంధాలను పెంపొందించడంతో పాటుసభ్యదేశాలను గౌరవించుకొనేలా చూడడం సమితి బాధ్యతని తెలిపారు. సాంఘిక అభివృద్ధి సాధించి మానవ జీవితాలను సుఖమయం చేయడంతోపాటు ప్రపంచ దేశాల మధ్య వచ్చే అనేక అభిప్రాయ బేధాలను పరిష్కరించే పెద్దమ నిషిగా వ్యవహరిస్తుందని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



నిందితుల వివరాలను విలేకరుల సమావేశం వెల్లడిస్తున్న ఏసీపీ శ్రీనివాస్ కుమార్.



నిందితుల నుండి స్వాధీనం చేసుకున్న వైర్లు,

# విద్యుత్ తీగలను దొంగలిస్తున్న ఇద్దరు నిందితులను అరెస్టు

శేరిలింగంపల్లి, అక్టోబర్ 28 (ప్రభాతఉదయం)నిర్మాణంలో ఉన్న భవనాలను లక్ష్యంగా చేసుకుని దొంగతనాలకు పాల్పడుతున్న ఇద్దరు నిందితులను మియాపూర్ పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల నుంచి మారుతి స్విఫ్ట్ కారు బజాజ్ పల్సర్ మోటరు సైకిల్ తోపాటు నాలుగు లక్షల విలువైన విధ్యుత్ వైర్లు 81 బేండల్ స్వాధీనం చేసుకున్నారు. మియాపూర్ పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మియాపూర్ ఏసిపిశ్రీనివాస్ కుమార్ నిందితుల వివరాలను వెల్లడించారు. జీడిమెట్లలో నివాసముండే బిహర్ కు చెందిన దీలిప్ కుమార్ (35) హాఫీజ్ పేటకు చెందిన నిశాల్ కరల్కర్(28) స్నేహితులు. జాల్సలకు అలవాటు పడిన నిందితులు నిర్మాణంలో ఉన్న భవనాల్లో నిల్వ చేసిన విధ్యుత్ వైర్లు బేండల్ లను దొంగలిస్తారు. పగలు రేక్కి నిర్వహించి రాత్రి పుట కారులో వెళ్ళి విధ్యుత్ వైర్లు ఎత్తుకేళ్లతున్నారని ఏసీపీ తెలిపారు. నిందితులపై వివిధ పోలీసు స్టేషన్ లలో ఎనిమిది కేసులు మియాపూర్ లో ముడు కేసులు మొత్తం 11 కేసులు ఉన్నాయని ఏసీపీ చెప్పారు. నిందితులను అరెస్టు చేసిన క్రైమ్ సిబ్బందిని అభినందించారు. నిందితులను రిమాండ్ కు తరలించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# కాప్రా మండల తహసిల్దారుగా బైరెడ్డి రాజేష్

## లిప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి అందజేస్తాం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( జవహర్ నగర్ కార్పొరేషన్ ) అక్టోబర్ 23 ( ప్రభాత ఉ దయం ) కాప్రా మండల తాసిల్దారుగా బైరెడ్డి రాజేష్ గురువారం పదవి బాధ్యతలు స్వీకరించారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఓబీసీ సెల్ అధ్యక్షుడు పసుపులేటి వీర భాస్కరరావు కాప్రా మండల తాసిల్దారుగా బాధ్యతలు చేపట్టిన బైరెడ్డి రాజేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జవహర్ నగర్ అభివృద్ధికి తగినన్ని నిధులు మంజూరు చేసి కాలనీల అభివృద్ధికి సహకరించాలని తాసిల్దార్ కు విన్నవించానన్నారు. జవహర్ నగర్ లో ఎక్కువ మట్టుకు పేద మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారే ఉన్నారని చెప్పారు. ప్రజలకు రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు జవహర్ నగర్ ప్రజలవని తాసిల్దార్ కు విన్నవించినట్లు తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను జవహర్ నగర్ మొత్తం విస్తరించేలా చర్యలు చేపట్టాలని తద్వారా ప్రభుత్వ ఆశయాలు లక్ష్యాలకు అనుగుణంగా జవహర్ నగర్ ను అభివృద్ధి చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ సెల్ జనరల్ సెక్రటరీ రేగోటి సురేష్, ఓబిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



కాప్రా మండల తాసిల్దారుగా నూతన బాధ్యతలు చేపట్టిన బైరెడ్డి రాజేష్ ని శాలువాతో సత్కరించిన వీర భాస్కర్ రావు



భూదేవి నగర్ రైల్వే స్టేషన్ మెట్ల దారిని ప్రారంభించిన కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్...

# ప్రజా క్షేమమే ధ్యేయంగా పనిచేస్తాం

## కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) అక్టోబర్ 23 ( ప్రభాత ఉదయం):గురువారం అల్వాల్ సర్కిల్ వెంకటాపురం భూదేవి నగర్ రైల్వే స్టేషన్ మెట్ల దారిని స్థానిక కార్పొరేటర్ సబిత అనిల్ కిషోర్ గౌడ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అల్వాల్ సర్కిల్ వెంకటాపురం డివిజన్ భూదేవినగర్ రైల్వే స్టేషన్ కు వెళ్లే మెట్ల దారి ఏర్పాటు కు కృషి చేసిన మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి స్థానిక కార్పొరేటర్ సబితా అనిల్ కిషోర్ గౌడ్ తో పాటు పలు కాలనీ వాసులు కృతజ్ఞతలు తెలిపారు. చుట్టు పక్కల కాలనీ వాసులకు రైల్వే స్టేషన్ కు వెళ్లాలంటే 2 కిలోమీటర్ల దూరం తిరిగి వెళ్ళాల్సి వచ్చేదన్నారు. ఇపుడు ఈ మెట్ల దారి ఏర్పాటు చేయడం వలన చుట్టూ పక్కల ఉన్న కాలనీ వాసులకు సులువుగా మారిందన్నారు. గతంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందచేశామని చెప్పారు. ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి రైల్వే అధికారులతో మాట్లాడి మెట్ల దారి ఏర్పాటు కు కృషి చేసినందుకు ఎమ్మెల్యేకు ప్రత్యేక ధన్యవాదాలు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు అనిల్ కిషోర్ గౌడ్ ,విజయ్. శేఖర్ ,రాజు, మురళి గౌడ్, రమణరెడ్డి ,సంజయకిరణ్ ,విక్రమ్ సేన్ స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు.



కౌకూర్ సురభి ఎంక్లేవ్ లో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన కార్పొరేటర్ రాజ్ జితేంద్ర నాథ్

# మచ్చ బొల్లారం డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతా

## కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కౌకూర్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి ( అల్వాల్ సర్కిల్ ) అక్టోబర్ 23 ( ప్రభాత ఉదయం ) గురువారం అల్వాల్ సర్కిల్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జితేంద్రనాథ్ కౌకూర్ సురభి ఎంక్లేవ్, సామల లక్ష్మి కాలనీలో 53 లక్షల 50,000 వ్యయంతో సిసి రోడ్లకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డివిజన్ ను ఆదర్శవంతమైన డివిజన్ గా మార్చుటమే తన ధ్యేయమని చెప్పారు. కాలనీలలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి వచ్చిన వెంటనే పరిష్కార మార్గం చూపుతానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు బి కే వర్షిమీ, తిరుపతి, ప్రసాద్, గణేష్, నీరజ్, శ్యాం రావులతో పాటు స్థానిక నాయకులు బొబ్బిలి సురేందర్ రెడ్డి, మల్లికార్జున్, దిడ్ల స్వామి, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

మొదటి పేజీ తరువాయి...

కల్పించడంలో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను అమల్లోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం 1994 తర్వాత మూడో సంతానం కలిగితే వారు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హులు. ఏపీ నుంచి తెలంగాణ విడిపోయాక 2018లో తెలంగాణ పంచాయతీరాజ్ చట్టాన్ని రూపొందించిన కేసీఆర్ ప్రభుత్వం.. ఇద్దరు పిల్లల నిబంధనను టచ్ చేయలేదు. పంచాయతీరాజ్ చట్టం 2018 సెక్షన్ 21(3) ప్రకారం స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్న వారు అనర్హులు. అయితే.. ప్రస్తుతం కుటుంబ నియంత్రణపై అవగాహన పెరిగినందున పాత నిబంధనను మార్చి ఇద్దరి కంటే ఎక్కువ సంతానం ఉన్న వారికి సైతం పోటీ చేసే అవకాశం ఇవ్వాలని పలు రాజకీయ పార్టీలు కోరాయి. 2024 డిసెంబర్ 20న జరిగిన రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఈ ప్రతిపాదన రాగా మంత్రి వర్గం ఆమోదించలేదు. తాజాగా ఇవాళ జరిగిన కేబినెట్..పంచాయతీ ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను ఎత్తివేతకు ఆమోదం తెలిపింది.



# హైదరాబాద్‌ను ముంచెత్తిన వాన

మొదటి పేజీ తరువాయి...

వంటి ప్రాంతాల్లో కూడా భారీ వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఈ మేరకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.వాతావరణ శాఖ హెచ్చరికలతో హైదరాబాద్ నగర పోలీసులు కూడా స్పందించారు. అత్యవసరమైతే తప్ప ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావొద్దని విజ్ఞప్తి చేశారు. ప్రయాణాల్లో ఉన్నవారు సురక్షిత ప్రాంతాల్లో వేచి ఉండాలని, ట్రాఫిక్‌లో చిక్కుకోకుండా ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. తెలంగాణ వ్యాప్తంగా నెలకొన్న వాతావరణ పరిస్థితుల కారణంగా ఈ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు వాతావరణ శాఖ అప్‌డేట్‌లను గమనిస్తూ ఉండాలని అధికారులు తెలిపారు.

# హైకోర్టు తీర్పు తర్వాతే స్థానిక ఎన్నికలపై నిర్ణయం

మొదటీ పేజీ తరువాయి...

నుంచి గ్రావిటీ ద్వారా నీటిని అందిం చేందుకు 44 కిలోమీటర్ల పొడవైన టన్నెల్ నిర్మాణం చేపట్టనున్నట్లు చెప్పారు. “ఈ టన్నెల్ నిర్మాణాన్ని పాత పద్ధతిలో కాకుండా, ఆధునిక టెక్నాలజీ ఉపయోగించి వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించాం” అని ఆయన పేర్కొన్నారు.

# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా తెలంగాణ

మొదటి పేజీ తరువాయి...

ఎక్కువ. ఏడాదిన్నరలో రూ.3.2లక్షల కోట్ల పెట్టుబడులు తీసుకొచ్చాం. లైఫ్ సైన్సెస్ రంగాన్ని రాబోయే ఐదేళ్లలో 250 మిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యం. దీనికి సంబంధించి త్వరలో నూతన పాలసీ తీసుకు రాబోతున్నాం. గ్లోబల్ లైఫ్ సైన్సెస్ అట్లాస్‌లో భారత్ నుంచి హైదరాబాద్‌కు మాత్రమే స్థానం దక్కింది. బయో డిజిటల్ యుగానికి కావాల్సిన అత్యుత్తమ వనరులు అందించేలా యువతను తీర్చిదిద్దుతున్నాం” అని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు.

# ఉప ఎన్నికలో గెలుపే లక్ష్యం



మొదటి పేజీ తరువాయి...

వ్యూహాలపై చర్చించారు. “కాంగ్రెస్ బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికి పంచాలి. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక తెలంగాణ ఆగమైంది.. ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. ఆగమవుతున్న తెలంగాణను కాపాడుకోవాల్సిన అవసరముంది. ప్రజల్లో కాంగ్రెస్ వైఫల్యాలపై విస్తృతంగా చర్చ జరగాలి” అని కేసీఆర్ అన్నారు. సమావేశంలో మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావు, జూబ్లీహిల్స్ అభ్యర్థి సునీత, పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మాజీ మంత్రులు, సీనియర్ నేతలు పాల్గొన్నారు.జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక లో రౌడీ షీటర్‌కు కాంగ్రెస్ టికెట్ ఇచ్చిందని మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఎద్దేవా చేశారు. రేవంత్‌రెడ్డి హయాంలో తెలంగాణ గుల్ల అయిందని ఆక్షేపించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై పార్టీ శ్రేణులకు గులాబీ బాస్ దిశానిర్దేశం చేశారు.

రెండు గంటలకి పైగా ఈ సమావేశం కొనసాగింది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అనుసరించాల్సిన వ్యూహంపై మార్గనిర్దేశం చేశారు కేసీఆర్.జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో డివిజన్ల వారీగా ఇప్పటివరకూ జరిగిన ప్రచార సరళిని అడిగి తెలుసుకు న్నారు కేసీఆర్. మాగంటి గోపీనాథ్ చనిపోయారని క్రమంలో ఉ పఎన్నిక అనివార్యమైందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ బాధను దిగమింగుకుని ధైర్యంగా ఎన్నికలను ఎదుర్కోవాలని బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత, పార్టీ కేడర్‌కి సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వ వ్యతిరేకతను ఉపయోగించుకుని ముందుకెళ్లాలని నేతలకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ప్రజల్లో వ్యతిరేకత ఉందని చెప్పుకొచ్చారు. బీఆర్ఎస్ నేతలు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఉప ఎన్నికలో బీఆర్ఎస్ భారీ మెజారిటీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు కేసీఆర్.కాంగ్రెస్ ఇచ్చిన హామీల బాకీ కార్డులను జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో ప్రతి ఇంటికీ పంచాలని ఆజ్ఞాపించారు. రేవంత్‌రెడ్డి సర్కార్ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ ఆగమైందని విమర్శించారు. ఆగమవుతున్న తెలంగాణని కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని కేసీఆర్ అభిప్రాయం వ్యక్తం చేశారు. హైడ్రా పేరుతో పేదలను వేధిస్తున్నారని ధ్వజమెత్తారు. ప్రజల్లో విస్తృతంగా కాంగ్రెస్ వైఫల్యాలపై చర్చ జరగాలని ఆదేశించారు కేసీఆర్.జూబ్లీహిల్స్ బైపోల్స్‌లో బీఆర్ఎస్ విజయం ఖాయమైందని ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో మెజారిటీపై ఫోకస్ పెట్టాలని బీఆర్ఎస్ నేతలకు కేసీఆర్ సూచించారు. హైదరాబాద్‌లో శాంతిభద్రతలను కాపాడుకోవడానికి జూబ్లీహిల్స్ ప్రజలు బీఆర్ఎస్‌ని గెలిపిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక తెలంగాణలో ఆర్థిక వ్యవస్థ దిగజారిందని ఫైర్ అయ్యారు. బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక మాయమయ్యాయని విమర్శించారు. కాంగ్రెస్ దుష్టపాలనపై ప్రజలకు మరింత అవగాహన కల్పించాలని బీఆర్ఎస్ నేతలకి సూచించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ఫలితం ప్రభావం.. జీహెచ్ఎంసీ ఎన్నికలపైనా ఉంటుందని అభిప్రాయం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తే.. స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ ప్రజలు తమ వైపే ఉంటారని కేసీఆర్ జోస్యం చెప్పారు.

# పోలీసులు ప్రజా భద్రతే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

### కేసుల దర్యాప్తునందు నాణ్యత ప్రమాణాలు పాటించాలి

### ఆన్లైన్ సైబర్ మోసాలపై ప్రజలకు నిరంతరం అవగాహన కల్పించాలి



జిల్లా పోలీసు అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ రావుల గిరిధర్

కొత్తకోట,అక్టోబర్23.( ప్రభాత ఉదయం) శాంతి భద్రతల పరిరక్షణ ప్రతి పోలీసు ప్రధాన ధ్యేయం కావాలి. ప్రజల నమ్మకాన్ని గెలుచుకునే విధంగా మరింత ఉత్సాహంగా, నిబద్ధతతో పనిచేయాలఅని వనపర్తిజిల్లాఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్ అన్నారు.గురువారం కొత్తకోట మండల కేంద్రంలోని రామకృష్ణారెడ్డి గార్డెన్ లో జిల్లాలోని డిఎస్పీలు, సీఐలు,అన్ని పోలీస్టేషన్ల ఎస్సైలతో ఎస్పీ రావుల గిరిధర్, నెలవారి నేరసమీక్షా సమావేశం నిర్వహించి పెండింగ్ కేసులు తెలుసుకొని చాలా కాలము నుండి పెండింగ్ లో ఉన్నటువంటి కేసులను సంబంధిత అధికారులు పూర్తి చేయాలని ఆదేశించారు, పెండింగ్ ఉన్న (అండర్ ఇన్వెస్టిగేషన్) కేసులలో గ్రేవ్, నాన్ గ్రేవ్ కేసులకు సంబంధించిన డాక్యుమెంట్స్ ఎఫ్ ఎస్ ఎల్ రిపోర్ట్స్, మెడికల్ సర్టిఫికెట్ త్వరగా తెప్పించి కేసులు ఛేదించాలన్నారు.ప్రతి ఎస్సై తమ పరిధిలోని గ్రామాలను క్రమం తప్పకుండా సందర్శించి, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకోవాలి. గ్రామ పోలీసుఅధికారులు తామందుకున్న గ్రామాలపై పూర్తి అవగాహనతో ఉండి, ముందస్తు సమాచార సేకరణపై దృష్టి పెట్టాలని, రౌడీ షీటర్స్, సస్పెక్ట్ల కదలికలపై నిఘా ఉంచాలని అన్నారు. బ్లూకోల్ట్స్, నైట్ పెట్రోలింగ్ సిబ్బంది ఫింగర్ ప్రింట్ డివైస్‌లు వినియోగించి అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి.ఆన్లైన్ సైబర్ మోసాలపై ప్రజలను నిరంతరం అప్రమత్తం చేయాలని. గుర్తు తెలియని నంబర్ల నుండి వచ్చే వీడియో కాల్స్, డిజిటల్ అరెస్టులు, పోలీస్ పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్‌ను నమ్మకూడదని ప్రజలకు తెలియజేయాలని చెప్పారు. మోసాలకు గురైన వెంటనే, మొదటి గంటలోపే 1930 కు కాల్ చేయాలి లేదా https://www.cybercrime.gov.in పోర్టల్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయాలని. సమాజ భద్రతలో సిసి కెమెరాల ప్రాధాన్యత ఎంతో ఉందని, ప్రతి గ్రామం, వీధి, పరిశ్రమలు, పవిత్ర స్థలాల్లో కమ్యూనిటీ సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఇంటికి ఏర్పాటు చేసిన కెమెరాల్లో వీధి దిశకు ఎదురుగా ఉన్నవాటిని కూడా జియో ట్యాగింగ్ చేయించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించాలని ఎస్సైలకు సూచించారు.100 డయల్ కాల్స్‌కు త్వరితగతిన స్పందిస్తూ, ప్రజల నమ్మకాన్ని మరింతగా పెంపొందించుకోవాలని ఎస్పీ అన్నారు. జిల్లా వ్యాప్తంగా అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా రూపుమాపడానికి ప్రత్యేక కార్యచరణను అవలంబిస్తూ, ఓపెన్ డ్రింకింగ్, గ్యాంబ్లింగ్, గేమింగ్, మట్కా లాంటి వాటిని పూర్తిగా రూపుమాపేల కృషి చేయాలని తెలిపారు.పోలీస్టేషన్ల పరిధిలో దొంగతనాలు జరగకుండా గట్టిగా గస్తీ నిర్వహిస్తూ రాత్రి సమయాలలో అనవసరంగా రోడ్లపై తిరిగే వారినీ కట్టడి చేసి ఫింగర్ ప్రింట్స్ పరికరం ద్వారా తనిఖీలు చేస్తూ దొంగతనాలను జరుగకుండా ఆరికట్టాలని అన్నారు.ఈ సమావేశంలో వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి డి ఎస్పీ, ఉమామహేశ్వరావు, వనపర్తి సీఐ, కృష్ణయ్య, కొత్తకోట సీఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ,శివకుమార్, స్పెషల్ బ్రాంచ్ సీఐ,నరేష్, వనపర్తి జిల్లాలోని ఎస్సైలు, డిసిఆర్బి, ఐటి కోర్, కమ్యూనికేషన్, ఫింగర్ ప్రింట్స్,విభాగాల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



పిఆర్ అధికారులతో సమీక్షా చేస్తున్న ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

# నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలి

### ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

### పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం): నియోజకవర్గ అభివృద్ధి పనులపై అధికారులు దృష్టి సారించాలని పాలకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం హైదరాబాద్ బంజారాహిల్స్ లోని తన నివాసంలో నియోజకవర్గం అభివృద్ధి పనుల పురోగతి పైన పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షా సమావేశం నియోజకవర్గంలోని రహదారి నిర్మాణాలు, సౌకర్యాలు, గ్రామీణ మౌలిక వసతుల అభివృద్ధి, డ్రైనేజ్ వ్యవస్థలు, పంచాయతీ స్థాయిలో జరుగుతున్న అభివృద్ధి పనులపై విపులంగా చర్చించారు.ఈ సందర్బంగా ఎమ్మెల్యే అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... ప్రతి గ్రామంలో ప్రభుత్వ పథకాలు సమర్ధవంతంగా అమలు కావాలి. ఏ పనీ అర్ధాంతరంగా ఉండకూడదు. ప్రజలకు నాణ్యమైన సేవలు అందేలా ప్రతి విభాగం సమన్వయంతో పనిచేయాలి అని ఆదేశించారు. నియోజకవర్గం లోని మండలాల వారీగా పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులపై సమీక్ష చేసి, అవసరమైన నిధుల విడుదలకు సంబంధించిన వివరాలను అధికారుల నుండి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారి మరమ్మతులు, బావుల పునరుద్ధరణ, పంచాయతీ భవనాల నిర్మాణం వంటి పనులను వేగవంతం చేయాలని సూచించారు..ఈ సమీక్షా సమావేశంలో పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ ఈఈ, డిఈ, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్లు, డిప్యూటీ ఇంజినీర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.



కుమారస్వామి మృతదేహన్ని వద్ద కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

# గొల్లపల్లి కుమారస్వామి మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు

### డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి,అక్టోబర్ 23(ప్రభాత ఉదయం): జిల్లా లోని జనగామ నియోజకవర్గం, కొమురవెల్లి దేవస్థానం మాజీ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొల్లపల్లి కుమారస్వామి గౌడ్ అకాల మరణం కాంగ్రెస్ పార్టీకి, జనగామ జిల్లా ప్రజలకు తీరనిలోటని జనగామ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడునియోజకవర్గ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి పేర్కొన్నారు.గురువారం మచ్చుపహాడ్ గ్రామంలో జరిగిన అంత్యక్రియల కార్యక్రమంలో పాల్గొని వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ "గొల్లపల్లి కుమారస్వామి కాంగ్రెస్ పార్టీ పట్ల అచంచలమైన విశ్వాసం, ప్రజల పట్ల అపారమైన సేవాభావం కలిగిన నాయకులు. పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు శ్రమించారు. ఆయన చేసిన సేవలు చిరస్మరణీయం," అని అన్నారు.ఈ సమయంలో కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబానికి అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమం లో జనగాం మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్, చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేత వెంకన్న , మండల, టౌన్ అధ్యక్షులు బుచ్చి రెడ్డి, నర్సా రెడ్డి, లక్ష్మీనారాయణ, యాదగిరి, బ్లాక్ అధ్యక్షులు బాలరాజు గౌడ్, గంగాం నరసింహ రెడ్డి, కుమారస్వామి, మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజాప్రతినిధులు,వివిధ మండలాల నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నేతలు, కార్యకర్తల, వివిధ గ్రామాల నాయకులు మరియు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



యువజన నాయకులతో మాట్లాడుతున్న ఝాన్సీ రెడ్డి

# స్థానిక సంస్థల ఎన్నికల్లో అట్టి గెలుపే లక్ష్యంగా యువత పని చేయాలి

### టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

### దిశానిర్దేశం చేసిన టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం): స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ యువనాయకత్వం గెలుపే లక్ష్యంగా పనిచేయాలని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారంజిల్లా లోని పాలకుర్తి మండల కేంద్రంలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించి దిశానిర్దేశం చేసారు.ఈ సమావేశంలో యువజన కాంగ్రెస్ కార్యకలాపాల పురోగతిపై సమీక్ష జరిపి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో యువత మరింత చురుకుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. గ్రామ స్థాయిలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి యువజన నాయకులు అహర్నిశలు కృషి చేయాలని వారు సూచించారు.ఈ సందర్భంగా ఝాన్సీ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ..యువతే కాంగ్రెస్ పార్టీకి పునాది. రాబోయే ఎన్నికల్లో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజలతో మమేకమై, పార్టీ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి. ప్రతి గ్రామంలో పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, కాంగ్రెస్ జెండా ఎగరేలా పని చేయాలి అని తెలిపారు. అలాగే సోషల్ మీడియా వేదికల ద్వారా యువత కాంగ్రెస్ పథకాలు, పార్టీ ఆలోచనలను విస్తృతంగా ప్రచారం చేయాలని సూచించారు. క్రమశిక్షణ, సేవా భావం, సమన్వయంతో పనిచేస్తే పార్టీ బలోపేతం అవుతుందని, యువజన కాంగ్రెస్ భవిష్యత్తు నాయకత్వానికి పునాది వేయాలని వారు సూచించారు.ఈ సమీక్షా సమావేశంలో బ్లాక్ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, పాలకుర్తి, కొడకండ్ల మండల అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, దరవత్ సురేష్ నాయక్, పాలకుర్తి, కొడకండ్ల మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు హరీష్, యకేష్, యువజన గ్రామ శాఖ అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

# జీ+1 తరహా లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం

### హర్షం వ్యక్తం చేస్తున్న చిన్న ప్లాట్ ఉన్న లబ్ధిదారులు

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం): ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగం గా స్థలం ఉన్న వారికి ప్రభుత్వం నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేస్తున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు మంచి సడలింపు ని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని, పట్టణ ప్రాంతాల్లో... చిన్న ప్లాట్లలో ఇందిరమ్మ ఇళ్లను జీం1 పద్ధతిలోనూ నిర్మాణం చేసుకునేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అనుమతించిందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. గ్రౌండ్ఫ్లోర్‌లో 400 చ.అ నిర్మాణం చేపట్టలేని ప్లాట్లలో జీ ప్లస్ వన్ పద్ధతిలో కట్టుకునేందుకు సర్కారు సడలింపు ఇచ్చిందని. కనీస కార్పెట్ ఏరియా 323 చదరపు అడుగులు ఉండాలని పేర్కొందని. కిచెన్, బాత్‌రూం, టాయిలెట్ కచ్చితంగా ఉండాలని జీవోలో ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. గ్రౌండ్ఫ్లోర్‌లో రూఫ్ నిర్మించాక రూ.లక్ష, మొదటి అంతస్తు రూఫ్ లెవెల్ వరకు కాలమ్స్ నిర్మించాక మరో రూ.లక్ష, గోడలు నిర్మించిన అనంతరం రూ.2 లక్షలు, నిర్మాణం పూర్తయ్యాక రూ.లక్ష నగదును విడుదల చేస్తారన్నారు. ఇప్పటివరకు 5793 ఇందిరమ్మ ఇల్లు మంజూరు కాగా, అందులో 4950 గ్రౌండింగ్ అయ్యాయని. 2322 బెస్మెంట్, 833 రూఫ్ లెవల్, 920 స్లాబ్ లెవల్,25 గృహాలు పూర్తి స్థాయిలో నిర్మాణం పూర్తి అయ్యయన్నారు. జనగాం పట్టణం కి సంబందించి318 ఇల్లు మంజూరు కాగా, 259 గ్రౌండింగ్ అయ్యాయని,ఇద్దరు లబ్ధిదారులు అలాగే స్టేషన్ ఘనపూర్ లో ముగ్గురు లబ్ధిదారులు జీ ం1 నిర్మాణమ్ కి దరఖాస్తు చేసుకున్నారన్నారు. ఇప్పటివరకు..77 కోట్ల 28 లక్షలు లబ్ధిదారులకు చెల్లించామన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికుల రాష్ట్ర బహిరంగ సభను జయప్రదం చేయండి: జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు



జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం)తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్, వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర 4 వ మహాసభలు మహబూబాద్ జిల్లా గార్ల లో అక్టోబర్ 24, 25 తేదీలలో జరుగుతున్నాయి. ఈ సందర్భంగా 24వ తేదీనగార్ల పట్టణంలో ఈ బహిరంగ సభకు జనగామ జిల్లా నుండి వందలాది మంది గ్రామపంచాయతీ కార్మికులు తరలి రావాలని జిపి ఎంప్లాయిస్,వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాపర్తి రాజు గురువారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు.గ్రామపంచాయతీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతున్న యూనియన్ సిఐటియు అనుబంధ గ్రామపంచాయతీ యూనియన్ నే అని రాపర్తి రాజు అన్నారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల కాలంలో గ్రామపంచాయతీ కార్మికులకు తీరని అన్యాయం చేసిందని ఈ రెండేళ్ల పాలలో కాంగ్రెస్ ప్రభుత్వం టిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలనే అనుసరిస్తుందని విమర్శించారు. గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం నెలకు 26,000 ఇవ్వాలని మల్టీపర్పస్ వర్కర్ విధానం రద్దుచేసి కేటగిరి వారిగా విధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న కార్మికుల అందరికీ ఒకే రకమైన వేతనం అందించాలని ఆన్లైన్ లో నమోదు కాని వారి పేర్లను నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర మహాసభలలో ఈ రాష్ట్రంలో గ్రామపంచాయతీ కార్మికులు 52 వేల మంది సమస్యలను చర్చించనున్నట్లు రాబోయే కాలంలో తెలంగాణ రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం మెడలు వంచి న్యాయమైన డిమాండ్ లు సాధించుకునేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. శుక్రవారం జరిగే బహిరంగ సభకు జిల్లా నలుమూలల నుండి గ్రామపంచాయతీ కార్మికులు తరలివచ్చి జయప్రదం చేయాలని కోరారు.



మద్యం షాపులకు దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన దరఖాస్తుదారులు

# ముగిసిన మద్యం దుకాణాల టెండర్లు

### గడువు పెంచిన ముందుకు రాని టెండర్ నిర్వాహకుల

### మొత్తం 34 మద్యం దుకాణాలకు 768 దరఖాస్తులు

గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23 (ప్రభాత ఉదయం)2025-2027 సంవత్సరానికి గాను మద్యం షాప్‌ల ఏర్పాటుకు ఆశించిన మేర దరఖాస్తులు రాకపోవడంతో ఈనెల 23వరకు రాష్ట్ర ఎక్సైజ్ శాఖ గడువు పెంచింది. గడువు పెంచిన మద్యం దుకాణాలకు టెండర్ లు దాఖలు చేయడానికి అంతగా ఆసక్తి చూపెట్ట లేదు. గతంలో ఉన్న టెండర్ లైసెన్స్‌ల గడువు ముగియక ముందే నోటిఫికేషన్‌ను జారీచేసి దరఖాస్తులు స్వీకరించింది. ఎక్కువ దరఖాస్తులు వస్తే భారీగా ఆదాయం వస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది.కానీ, ఆశించిన స్థాయిలో స్పందన రావడం లేదు. గతంలో ఉన్న రూ.2 లక్షల టెండర్ ఫీజును ప్రస్తుతం రూ.3 లక్షల ఫీజుకు (నాన్ రీఫండబుల్ )పెంచింది. దీంతో వ్యాపారుల నుంచి స్పందన కరువైంది చెప్పుకోవచ్చు.

**ముగిసిన మద్యం టెండర్లు**

తెలంగాణలో మద్యం షాపుల దరఖాస్తులకు గడువు శనివారంతో ముగిసింది. జోగుళాంబ గద్వాల జిల్లాలో మొత్తం 34 మద్యం దుకాణాలకు 768 టెండర్లు దాఖలయ్యాయి. మద్యం దుకాణాల దరఖాస్తులకు గడువు ముగిస్తున్న నేపథ్యంలో ఎక్సైజ్ పోలీసులు చివరి వరకు ప్రయత్నాలు చేసిన స్పందన కరువైందని చెప్పుకోవచ్చు. చివరి రోజు కావడంతో జిల్లా వ్యాప్తంగా ఉన్న మొత్తం 34 మద్యం దుకాణాలకు 768 దరఖాస్తులు వచ్చాయి. దీంతో మద్యం టెండర్ల ప్రక్రియ ముగిసింది. ఈనెల 27న డ్రా ద్వారా వైన్ షాపులకు లైసెన్స్ లు ఇవ్వనున్నట్లు జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు తెలిపారు.



# అలివేలు మంగమ్మ ఆలయ నిర్మాణానికి దాతలు విరాళాలు అందజేత



గద్వాల జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలం వెంకటాపురం గ్రామంలో వెలసిన పాగుంటా శ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి ఆలయ అభివృద్ధికి దాతలు ముందుకొచ్చారు. రాయచూరుకు చెందిన భక్తుడు సుజాత శ్రీకాంత్ గురువారం రూ.4లక్షలు విరాళం అందజేశారు. కేటిదొడ్డి మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో గల పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మిస్తున్న అలివేలుమంగమ్మ నూతన దేవస్థానానికి రూ.4 లక్షలు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వాహకులు, ఆలయ అర్చకులు వారిని శాలువాలతో సన్మానించి కృతజ్ఞతలు, అభినందనలు తెలిపారు.



# ముగిసిన పాగుంట వెంకన్న బ్రహ్మోత్సవాలు



కేటిదొడ్డి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం) కేటిదొడ్డి మండలంలోని వెంకటాపురం గ్రామంలో గల పాగుంటా శ్రీలక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల్లో చివరిరోజైన గురువారం చక్రస్నానం శాస్త్రోక్తంగా జరిగింది. ఆలయ ప్రాంగణంలో ఉత్సవమూర్తులకు చక్రస్నాన ఘట్టాన్ని నిర్వహించారు. ఉదయం 6 గంటల నుంచి 10 గంటల వరకు ఉత్సవమూర్తులకు వేడుకగా సుప్రభాత సేవ, నిత్యహోమం, పూర్ణహుతి అభిషేకాలు చేశారు. అనంతరం వేదమంత్రోచ్ఛారణల మధ్య చక్రస్నానం నిర్వహించారు. అనంతరం ధ్వజావరోహణ ఘట్టం నిర్వహించి గరుడ పటాన్ని అవనతం చేయడంతో వెంకన్న స్వామి బ్రహ్మోత్సవాలు ముగిశాయి.

# చిన్న రైతుల ప్రయోజనాలే లక్ష్యంగా కొత్త వ్యవసాయ విధానం రావాలి



విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న ప్రొఫెసర్ ఎం కోదండ రామ్



సంవత్సరం పాలన పై రూపొందించిన పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రముఖులు

**ప్రొఫెసర్ ఎం. కోదండరాం**


**ఏటా 5లక్షల మంది రైతులకు నాణ్యమైన విత్తనాల పంపిణీ వ్యవసాయ : వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**వ్యవసాయ వర్శిటీ ఉపకులపతి పనితీరు బాగుంది : విధ్యా కమిషన్ ఛైర్మన్ ఆకునూరి మురళి**

**గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయ రంగం మూలం - సహజ కవి, శాసనమండలి సభ్యులు గోరటి వెంకన్న**

**వ్యవసాయ వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య ఏడాది పాలన సందర్భంగా వక్తలు**

బుద్వేల్, అక్టోబరు 23 (ప్రభాత ఉదయం) : సన్న, చిన్నకారు రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ విధానాలను రూపొందించాలని తెలంగాణ ఉద్యమ రథ సారధి ప్రొఫెసర్ ఎం కోదం డరాం అన్నారు. రాజేంద్రనగర్ లోని ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో గురువారం తెలంగాణ ఉద్యమకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ వర్శిటీ ఉప కులపతి ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్యను అభినం దించారు. ఏడాది కాలంలో ప్రొఫెసర్ ఆల్దాస్ జానయ్య అనేక సంస్కరణలను ప్రవేశ పెట్టి అమలు చేయడం సంతోషకరమన్నారు. మార్కెట్ దోపిడి నుంచి రైతులను కాపాడాలన్నారు. ఏ పంటలు పండించాలి.. ఏ పంటలు పండిస్తే అధిక లాభాలు ఉ ంటాయన్నదానిపై చర్చ జరగాలన్నారు. రైతులను ఎలా బతికించుకోవాలి.. తెలంగాణ పల్లెలను ఎలా కాపాడుకోవాలని అనే స్ఫూర్తితో వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు ఉద్యోగులు, విద్యార్థులు కృషి చేయాలన్నారు. తెలంగాణ విధ్యా కమిషన్



మాట్లాడుతున్న సహజ కవి గోరటి వెంకన్న

ఛైర్మన్ ఆకునూరి మురళి మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 14 విశ్వవిద్యాలయాలలో వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సరల్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య అన్ని రకాల సమర్థుడన్నారు. వ్యవసాయ విశ్వవిద్యాలయంలో అనేక సంస్కరణలను చేపట్టి అన్ని వర్గాల ప్రజలు వ్యవసాయ విధ్యను అభ్యసించడానికి చేస్తున్న కృషి ఎంతో గొప్పదన్నారు. వ్యవసాయ వర్శిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య మాట్లాడుతూ, ముఖ్యమంత్రి ఎ రేవంత్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ల సహకారం, ప్రోత్సహం, సూచనలు, సలహాలతో వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని నడిపిస్తున్నానన్నారు. విశ్వవిద్యాలయం ఉన్నతాధికారుల పూర్తి సహకారంతో ఏడాది పాలన బాగా జరిగిందన్నారు. మేధస్సే పెట్టుబడిగా విశ్వవిద్యాలయం ఖ్యాతి ని పెంచడానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాలు కుదుర్చుకుంటున్నామన్నారు. భారతదేశం నుంచి వివిధ దేశాలకు రెండు కోట్ల మెట్రిక్ టన్నుల ఆహార వస్తువులను పంపిణీ చేయడం జరుగతుందని. వాటి లో నలబై శాతం తెలంగాణ ప్రాంతం నుంచేనని గుర్తు చేశారు.ప్రత్యేక సహాయంగా వ్యవసాయ విశ్వవిద్యాలయానికి రూ.452 కోట్లను ఇవ్వాలని కేంద్రాన్ని కలసి కోరినట్లు ప్రొఫెసర్ జానయ్య తెలిపారు. అవే కాకుండ జైకా కంపెనీ నుంచి, నాబార్డు నుం చి 840 కోట్లు రుణంగా అడుగుతున్నామన్నారు. కార్యక్రమానికి సారధ్యం వహించిన వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన డాక్టర్ సంతోష్, డాక్టర్ సాయి కుమార్, డాక్టర్ సంపత్ లు మాట్లాడుతూ, రైతు కూలీల బిడ్డలకు వ్యవసాయ విద్యను అభ్యసించడానికి 15శాతం రిజర్వేషన్లను కల్పిం చడం గొప్ప విషయమన్నారు. బీఎస్సీ అగ్రికల్చరల్ చదవడానికి రూ. 14 లక్షలున్న ఫీజును రూ. 5లక్షలకు తగ్గించడం సంతోషకరమన్నారు. విశ్వవిద్యాలయంలో 200 సీట్లను. పెంచడం, నల్గొండ, నిజామబాద్, వికారాబాద్ జిల్లాలలో వ్యవసాయ కళాశాలలను ఏర్పాటు చేయడం లాంటి ఎన్నో నిర్ణయాలను తీసుకోవడం శుభ పరిణామమన్నారు. ప్రతిభ, ఆసక్తి గల విద్యార్థులు అస్ట్రేలియ, అమెరికా లోని విశ్వవిద్యాలయాలలో డిగ్రీలు చేయడానికి డ్యూయల్ డిగ్రీ ప్రోగ్రామ్ లను ఏర్పాటు చేయడం, టైమ్ స్కేల్ సిబ్బందికి పదవి విరమణ సమయంలో రూ. 3లక్షలు అం దచేయడం, మహిళలకు చిల్డ్రన్ కేర్ లీవ్ లు మంజూరు చేస్తు నిర్ణయం తీసుకోవడం, బోధన, బోధనేత సిబ్బంది సంఘాలకు ఎన్నికలు నిర్వహించి వారికి స్వేచ్ఛాయుత వాతవారణం కల్పిం చడం లాంటి సంఘటనలు చాలా బాగున్నాయన్నారు. కార్యక్రమంలో రాజేంద్రనగర్ వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ ఎం. గోవర్ధన్, విశ్రాంత శాస్త్రవేత్త డాక్టర్ ఎన్ వాసుదేవ్, వ్యవసాయ శాస్త్రవేత్తల సంఘం అద్యక్షులు డాక్టర్ కె పవన్ చంద్రారెడ్డి, నాన్ టీచింగ్ ఎంప్లారు స్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం.శ్రీనివాస్ యాదవ్ లు పాల్గొన్నారు.

**ఆట పాటలతో ఉర్రూతలూగించిన సహజ కవి గోరటి వెంకన్న**

వ్యవసాయ విద్యార్థులు, రైతాంగం, గ్రామీణ జీవన విధానం గురించి సహజ కవి గోరటి వెంకన్న అనేక పాటలు పాడి విద్యార్థులను, ఉద్యోగులను ఉ ర్రూతలూగించారు. గ్రామీణ ఆర్థిక విధానాలు బాగుండాలంటే వ్యవసాయ రంగం బాగుండాలన్నారు.



ఎన్వూ ఇండియా సంస్థ తో అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న ఎన్ ఐ ఆర్ డీ పీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జీ నరేంద్ర కుమార్

## ఎన్వు ఇండియాతో అవగాహన ఒప్పందం

బుద్వేల్, అక్టోబరు 23 (ప్రభాత ఉదయం): వ్యవసాయ రంగంలో పురుగు మందుల వాడకం పై రైతులకు అవగాహన కల్పించడానికి ఎన్వు ఇండియా అనే సంస్థతో గురువారం రాజేం ద్రనగర్ లోని జాతీయ గ్రామీణాభివృద్ధి పంచాయతీరాజ్ సంస్థ (ఎన్ఐర్డీపీఆర్) ఓ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. గ్రామీణ ప్రజల ఆరోగ్యం, జీవనోపాధులు పెంపొందిం చడానికి ఈ ఒప్పందం ఎంతగానో దోహదపడుతుందని ఎన్ఐఆర్డీపీఆర్ డైరెక్టర్ జనరల్ డాక్టర్ జి. నరేంద్రకుమార్ అన్నారు. గ్రామీణ యువత కు తెగులు నిర్వాహణ రంగంలో ఉద్యోగాలు లభిం చే అవకాశాలు ఉంటాయన్నారు. విచక్షణ రహితంగా, అవగాహన లేకుండ పురుగు మందులు వాడకం వల్ల ఆరోగ్య సమస్యలు సంబవిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్వు ఇండియా కు చెందిన డాక్టర్ అశీస్ డోక్రాస్, డాక్టర్ సంధ్య గోపకుమారన్ డాక్టర్ అంజన్ కుమార్ బంజా, ఎండీ ఖాన్, డాక్టర్ వాణిశ్రీ జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రజల సమస్యల పరిష్కారంలో ప్రజాప్రతినిధులు విఫలం

**ప్రజా సమస్యలైనా పరిష్కరించండి ...రాజీనామా అయినా చేయండి**

**అభివృద్ధి చేతగాక ప్రజలను మభ్యపెట్టొదు**

**మైలార్ దేవ్ పల్లి డివిజన్ బి జె పి అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి**

రాజేంద్రనగర్,అక్టోబర్23(ప్రభాత ఉ దయం) మైలార్ దేవ్ పల్లి డివిజన్ లో సమస్యల పరిష్కారంలో ప్రజా ప్రతినిధులు పూర్తిగా వైఫల్యం చెందారని మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి ఆరోపించారు .గురువారం ఈ మేరకు ఆయన మాట్లాడుతూ...డివిజన్‌లో ప్రజలు అనేక సంవత్సరాలుగా సమస్యలను ఎదుర్కొంటున్నారని వివరిచారు.రోడ్లు,డ్రైనేజ్ సమస్యలతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రత్యేకంగా గగనపహాడ్ ప్రాంతంలో 2007 నుంచి కొత్త రోడ్లు లేవని,ప్యాచ్ వర్కులు కూడా జరగడం లేదన్నారు.వాగ్దానాలు మాత్రమే చేస్తున్నారని,పనులు జరగడం లేదన్నారు.స్థానిక ఎమ్మెల్యే టి.ప్రకాశ్ గౌడ్ ఇప్పటికి నాలుగోసారి రాజేంద్రనగర్ ఎమ్మెల్యేగా ఉ న్నా,సాధారణ ప్రజల కోసం ఒక్క రూపాయి విలువైన పనీ చేయలేదన్నారు.ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల్లో ఏ ఒక్క హామీని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నెరవేర్చలేదన్నారు.నియోజకవర్గంలో అభివృద్ధి పనులు చేయటం చేతగాక ఎమ్మెల్యే ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీ హామీలు నమ్మి ప్రజలు ఓటు వేశారని,ఇప్పుడు ప్రజలకు ప్రభుత్వంపై నమ్మకం పోయిందన్నారు. స్థానిక ఎమ్మెల్యే పాలనలో రాజేంద్రనగర్ సర్కిల్ ప్రగతి కుంటుపడిందన్నారు.తన సన్నిహితులు,వ్యాపార వర్గం కోసం మాత్రమే పని చేస్తూ,పేద ప్రజల సమస్యలపై దృష్టే పెట్టడం లేదన్నారు.గగనపహాడ్ ఇండస్ట్రీయల్ రూట్లకు కొత్త రోడ్లు వేస్తూ ఉ ంటే,గ్రామ రోడ్లు మాత్రం దుస్థితిలో ఉన్నాయన్నారు.గోతులు,మురుగునీటితో నిండిపోయి,నిర్వాహణ లేకుండా ఉన్నాయన్నారు.ఎమ్మెల్యేకు పదవికి కాలం చెల్లిందని,ప్రజలు అన్ని గమనిస్తున్నారని వెల్లడించారు.



గగన్ పహాడ్ వద్ద రోడ్డు గుంతలు పడిన పరిస్థితి



## గోరక్షణ కోసం శ్రమిస్తున్న సోను సింగ్‌పై దాడి హేయం

**కాంగ్రెస్ హయాంలో సనాతన ధర్మంపై పెరిగిన దాడులు..**

**దాడికి తెగబడిన వారిని వెంటనే కఠినంగా శిక్షించాలి..**

**రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి**

రాజేంద్రనగర్,అక్టోబర్23(ప్రభాత ఉదయం)గోరక్షక్ సోను సింగ్ పై దాడి హేయమైన చర్య అని రాజేంద్రనగర్ నియోజకవర్గం బీజేపీ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు.గోమాతలను రక్షించేందుకు ఆయన చేస్తున్న కృషిని చూసి ఓర్వలేకే కొంత మంది కుట్రపూరితంగా దాడికి తెగబడ్డారని ఆరోపించారు.దాడిని తీవ్రంగా ఖండిస్తూ నగరంలోని డీజీపీ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్,తో కలిసి రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి బయలుదేరుతున్న తరుణంలో డీజీపీ కార్యాలయం ప్రాంగణంలో గన్ పార్క్ వద్ద అరెస్టు చేశారు.ఈ సందర్భంగా తోకల శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ...గోరక్ష కార్యకర్తలకు రక్షణ లేకుండా పోవడం చాలా బాధకరమని ఆగ్రహం వ్యక్తం చేశారు.మన దేశంలో గోవును పూజిస్తామని,ఆ గోమాతలను రక్షించుకోవడానికి సనాతన ధర్మాన్ని నమ్ముకున్న లక్షలాది మంది భక్తులు,గోరక్షకులు నిరంతరం ప్రయత్నం చేస్తారని వివరించారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన తర్వాత గోవులను తరలించే వారిని కాపాడుతున్నారన్నారు.గోరక్షకులు మీద అనేక హింసలు జరిగాయని,దానికి పరాకాష్ట ఈ సంఘటన అని అభివర్ణించారు.పాతబస్తీ నుంచి వచ్చిన ఇబ్రహీం అనే వ్యక్తి ప్రశాంత్ ను కాల్చి చంపే ప్రయత్నం చేశాడని,గోవులను తరలిస్తున్న సమాచారాన్ని ఇస్తాను రమ్మని ఫోను చేసి సోనూ సింగ్ ను పిలిచి,సోనూ సింగ్ పై కాల్పులు జరిపి పారిపోయిన ఇబ్రహీం బహదూర్ పురాకు చెందిన వ్యక్తిగా తెలుస్తుందని,వెంటనే అదుపులోకి తీసుకోవాలని పోలీసు అధికారులకు తెలిపారు.ప్రభుత్వం ఎటువైపు ఆలోచిస్తుందో అర్థంచేసుకోవాలని వివరించారు.ఈ ఘటనకు సంపూర్ణ బాధ్యత రాష్ట్ర ప్రభుత్వామే వహించాలన్నారు.ఘటనకు పాల్పడిన వారిని వెంటనే అరెస్టు చేసి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



## చింతల్ మెట్‌లో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి

**బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్**

రాజేంద్రనగర్,అక్టోబర్23(ప్రభాత ఉదయం)రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని సులేమాన్ నగర్ డివిజన్‌లో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం చూపాలని భారత రాష్ట్ర సమితి డివిజన్ అధ్యక్షులు మొహమ్మద్ జహీరుద్దీన్ అన్నారు.గురువారం ఈ మేరకు డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని డీజీఎం ఖాజా జవహర్ అలీని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ...స్థానికంగా డ్రైనేజీ సమస్యతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు.దీంతో ప్రజలు రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.ప్రధానంగా చింతల్‌మెట్ లో సమస్య తీవ్రంగా ఉ ందని వెల్లడించారు.ఈ సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని డీజీఎంను కలిసికోరామన్నారు.సమస్యలను విన్న డీజీఎం సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో డివిజన్ పార్టీ ఉ పాధ్యక్షులు ఆదిరాల రవికుమార్,సంయుక్త కార్యదర్శి ఇబ్రహీం,షకీల్,సలీం,మొహమ్మద్ గౌస్,మొహమ్మద్ రిజవాన్ ఇతర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపు తథ్యం

**పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ**

మణికొండ,అక్టోబర్23(ప్రభాత ఉదయం)ప్రజలు బీఆర్ఎస్ పాలననే తిరిగి కోరుకుంటున్నారని పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ అన్నారు.భారత రాష్ట్ర సమితి పార్టీ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల అభ్యర్థి మాగంటి సునీతా గోపినాథ్ గెలుపు షేక్‌పేట్ డివిజన్ బూత్ 24 లో స్థానిక నాయకులు జిషాన్,రమేష్ యాదవ్,సన్నీ అజయ్,వెంకట్ రెడ్డి,సంపత్,మణికొండ మున్సిపాలిటీ యూత్ ప్రెసిడెంట్ సంగం శ్రీకాంత్,భానుచందర్,శివ,తిరుపతి,బిందు,ముషీరాబాద్ నుంచి రాజేష్,శ్రీకాంత్, ఆనంద్, బూత్ నంబర్ 25 లో స్థానిక నాయకులు మల్లికార్జున్, రవికుమార్, నర్సింహ,ఫయాజ్,అంజి,మణికొండ నాయకులు గుట్టమీద నరేందర్,హరిపు మాల్యాద్రి నాయుడు,యాలాల కిరణ్,ఎం.బాబురావు,బూత్ నంబర్ 26 లో స్థానికులు వసంత్,స్వప్న,వాసవి,మణికొండ అధికార ప్రతినిధులు బొమ్ము ఉపేందర్‌నాథ్ రెడ్డి,షేక్ ఆరీఫ్ మొహమ్మద్,సుమ ధర్మపురి,దేవి ప్రియా,ప్రభు,జ్యోతి,బూత్ నంబర్ 29 లో స్థానికులు వెంకటేశ్,రాములు,కృష్ణా,యాదగిరి,సీనియర్ నాయకులు అందె లక్ష్మణ్ రావు,గోరుకంటి విఠల్,గడ్డమీది శ్రీనివాస్,వెంకటేశ్,తిరుపతి,బూత్ నంబర్ 30 లో ఆర్.పరమేశ్వర్,జె.అశోక్ కుమార్,వెంకటయ్య,పి.రవీందర్,ఎస్.మూర్తి,ఎస్.యాదగిరి,బొడ్డు శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రజలు స్థానికంగా బీఆర్ఎస్ పాలనను కోరుకుంటున్నారని వివరించారు.కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర వ్యతిరేకంగా ఉన్నారన్నారు.జూబ్లీహిల్స్ ఎన్నికలో బీఆర్ఎస్ గెలుపుకు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.



## శ్రీ కురుమూర్తి స్వామిని దర్శించుకున్న పటేల్ వెంగల్ రెడ్డి కుటుంబ సభ్యులు

కొత్తకోట, అక్టోబర్23 (ప్రభాత ఉదయం) పేదల దేవుడు శ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా కొత్తకోట మండలం లోని రామకృష్ణాపురం గ్రామ మాజీ పటేల్ వెంకటరెడ్డి కుటుంబ సభ్యులు స్వామివారికి దాసంగం పూజలు చేసి నైవేద్యం సమర్పించారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో ఆలయ కమిటీ చైర్మెన్ గోవర్ధన్ రెడ్డి ,మాజీ చైర్మన్ ప్రతాపరెడ్డి పాల్గొన్నారు.



## ప్రభుత్వ మెడికల్ కళాశాలలో ఖాళీగా ఉన్న పోస్టులకు ఆహ్వానం

**ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి**

జనగామ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 23(ప్రభాత ఉదయం)జనగామ ప్రభుత్వ మెడికల్ కళాశాలతో పాటు జిల్లా ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి లో వివిధ డిపార్ట్మెంట్లలో ప్రొఫెసర్స్ (04) పోస్టులు, అసోసియేట్ ప్రొఫెసర్స్ (12) పోస్టులు, అస్సిసింట్ ప్రొఫెసర్స్ (13) పోస్టులు కాంట్రాక్ట్ బేసిస్, సినియర్ రెసిడెంట్ (ఎస్ ఆర్) (23) ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ కి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జనగామ జిల్లా ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ నాగమణి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. నవంబర్ 5, 2025 రోజు చంపక్ హిల్స్ మాత శిశు సంరక్షణ కేంద్రం (ఎంసిఎచ్) కార్యాలయము 2వ అంతస్తు లో ప్రిన్సిపాల్ కార్యాలయములో ఉదయం 10:00 నుండి 11:00 వరకు దరఖాస్తులను స్వీకరించబడునని అదేరోజు. ఉదయం 11: 00 గంటల నుండి 4:00 గంటల వరకు వాక్ -ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించబడునని తెలిపారు, ఆయా కేటగిరి కి సంబందించిన దరఖాస్తులు ఈ వెబ్ సైట్ %ఒఒఒ.స్రఎఒ.ఝఅస్త్రుశీఅ%. నుండి ఒరిజినల్ - డౌన్ లో చేసుకుని అర్హత సర్టిఫికట్లతో ఇంటర్వ్యూకి హాజరు కాగలరని కోరారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608